

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - సామర్లకోట

ఐసిడిఎస్ సామర్లకోట అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని సత్యనారాయణపురం, పెద్దాపురం కటారి వీధిలోనూ 2 అంగన్‌వాడీ కార్యకర్త పోస్టులకు, సామర్లకోట 15వ వార్డు మసరమ్మ గుడి వీధి, 12వ వార్డులోని ఇందిరా కాలనీ, 17వ వార్డులోని రెల్లిపేట, పెద్దాపురంలోని రాజీవ్ గృహకల్ప ప్రాంతాల్లో 5 హెల్పర్ పోస్టులకు ఈ నెల 31వ తేదీలోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ జి.ఉష తెలిపారు. గురువారం ఆమె ఒక ప్రకటన తెలుపుతూ ఆసక్తి గల అభ్యర్థులు తమ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తులు పొంది ఈ నెల 31వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా సమర్పించాలని, పూర్తి వివరాలకు కార్యాలయ పనివేళలలో సిబ్బందిని సంప్రదించాలని సిడిపిఒ తెలిపారు.



రైతులతో చర్చిస్తున్న ఎఒ అశోక్

ధాన్యం దిగుమతి కాక రైతుల ఆందోళన

ప్రజాశక్తి - కాజులూరు

రైతులు ఎగుమతి చేసిన ధాన్యం రైస్ మిల్లుల వద్ద దిగుమతి కాకపోవ డంపై ఆందోళన వ్యక్తం చేస్తూ కాకినాడ కోటిపల్లి రహదారిలో సలపాక సెంటర్ వద్ద రైతులు, కౌలురైతులు, ట్రాక్టర్ యజమానులు ధర్నాకు దిగారు. పలువురు రైతులు మాట్లాడుతూ ట్రాక్టర్లలో ఎగుమతి చేసి రైసు మిల్లులు వద్ద దిగుమతి చేసుకోవడంతో ట్రాక్టర్లతో ధాన్యాన్ని వెనుకకు తీసుకు వచ్చామన్నారు. రైతులు ఆందోళన చేస్తున్న సమాచారంతో మండల వ్యవసాయ అధికారి అశోక్ అక్కడ చేరుకుని రైతులతో మాట్లాడుతూ రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ తీసుకోవడంతో ఇబ్బందులు తలెత్తయని వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పడంతో రైతుల ధర్నా విరమించారు.



కాకినాడ మార్కెట్ సెంటర్ లో అధ్వానంగా దర్శనమిస్తున్న చెత్త వ్యర్థాలు



కాకినాడ పాత బస్టాండ్ వద్ద పోగుబడిన చెత్త

కంపు కొడుతున్న స్మార్ట్ సిటీ

- అధ్వానంగా పారిశుధ్య నిర్వహణ
- ఎక్కడికక్కడ చెల్లాచెదురుగా వ్యర్థాలు
- నిర్లక్ష్యంగా నగరపాలక సంస్థ అధికారులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కాకినాడ స్మార్ట్ సిటీలో అనేక ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా దర్శనమిస్తుంది. పలు చోట్ల పోగుబడిన చెత్త కుప్పల నుంచి వస్తున్న దుర్వాసనతో నగర వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడికక్కడ పేరుకు పోయిన పలు వ్యర్థాలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ప్రధానంగా గుడారిగుంట, రేచర్ల పేట, కొత్త కాకినాడ, సంజయ్ నగర్, దుమ్ములపేట, పర్లో పేట, చిన్న మార్కెట్ ఏరియా, రామకృష్ణారావుపేట, ఏటి మొగ తదితర ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. 31.69 చ.కిమీ. (50 డివిజన్లు) గా విస్తరించి ఉన్న కాకినాడ స్మార్ట్ సిటీలో సుమారు 4లక్షల మంది జనాభా నివసిస్తున్నారు. ప్రణాళికాబద్ధంగా నిర్మిం చిన నగరంగా, పింఛనుదారుల స్వర్గధామంగా పేరున్న కాకినాడలో ప్రస్తుతం అద్వాన్నంగా మారిన పారిశుద్ధ్యం ప్రజలను వేధిస్తోంది. నగరంలో దాదాపు 100 మురికి వాడలు ఉండగా 300 కిలోమీటర్ల మేర మురుగు నీటి కాలు వలు ఉన్నాయి. రోజుకి సుమారు 240టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది.

ప్రచారం ఘనం... ఆచరణ శూన్యం

పారిశుధ్యం మెరుగు పర్చేందుకు, ప్రజారోగ్య పరిరక్షణకు అనేక కార్యక్రమాలు జరుపుతున్నా ఎక్కడికక్కడ చెత్త దర్శనమిస్తోంది. ఇటీవల క్లీన్ ఆంధ్రప్రదేశ్ పేరిట వారం రోజుల పాటు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీలు చేసి కరపత్రాలు పంచారు. గతంలో ఇంటింటా చెత్తబుట్టలు పంపిణీ చేశారు. తడి, పొడి, హానికర వ్యర్థాలను వేరుచేసి ఇవ్వాలని సూచించారు. అయితే అధికారుల పర్యవేక్షణ లోపం, తగినంత మంది పారిశుధ్య సిబ్బంది లేకపోవడం తదితర కారణాలతో పారిశుధ్య నిర్వహణ అంతంతమాత్రంగానే అని నగర వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థలో పారిశుధ్య విభాగంలో 1092 మంది కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిలో 402 మంది రెగ్యులర్ కార్మికులు కాగా 690 మంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. మరో 100 మంది రోజూ వారీ కార్మికులు ఉన్నారు. అయితే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న హెల్త్ అలావెన్సులు బకాయిలు పేరుకు పోయాయి. కొంతమంది చాలీచాలని వేతనాలతో పని చేస్తుండగా మరికొందరికి నెలల తరబడి వేతనాలు అండడం లేదు.మరోవైపు డ్రైవర్స్ కాలనీ, తూరంగి సీతారామ నగర్ ప్రాంతాలతో బాటుగా జగన్నాధపురం, జె.రామారావుపేట తదితర ఏరియాలు ముంపు బారిన పడి తరచూ పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నా పట్టించు కోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో కార్మికులు ప్రతిరోజు ఇంటింటికి వచ్చి చెత్తను సేకరించేవారు. గత కొంతకాలంగా రెండు మూడు రోజులకు ఒకసారి మాత్రమే వస్తున్నారు. వారంలో మూడు రోజుల నుంచి నాలుగు రోజులు పాటు కచ్చితంగా డ్రెయినేజీల్లో పూడికి తీత పనులు నిర్వహించాల్సి ఉంది. కానీ పలుచోట్ల వారానికి ఒకటి రెండు సార్లు మాత్రమే పూడికతీత పనులు సాగిస్తున్నారు. ప్రధాన ప్రాంతాల్లో రెండు రోజులు గడిచి నప్పటికీ పూర్తిస్థాయిలో చెత్తను సేకరించలేకపోతున్నారు. దాంతో కుళ్లిన వ్యర్థాలు ద్వారా దుర్వాసన వస్తుందని వ్యాపారసంస్థల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పూర్తిస్థాయిలో పారిశుధ్య పనులు నిర్వహించాలి

నగరంలో కొంతకాలంగా ఎక్కడ చూసినా అధ్వాన్న పారిశుధ్యమే కనిపిస్తుంది. నిర్వహణను గాలికి వదిలేసారు. ఎక్కడికి అక్కడ పోగుబడిన చెత్త దర్శనమిస్తుంది.కాలవల్లో పూడికి తీత పనులు సక్రమంగా నిర్వహించడం లేదు.కావున తక్షణమే నగరపాలక సంస్థ అధికారులు స్పందించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలి.

సిహెచ్. అజయ్ కుమార్, సిపిఎం నాయకుడు



గానం చేస్తున్న ఎస్‌పి శైలజ.. పార్థసారథి

స్వర నీరాజనం... సంగీత గానం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ దంటు కలెక్షన్‌లో స్వర నీరాజనం పేరుతో నిర్వహించిన సినీ సంగీత విభావరి గురువారం సంగీత ప్రియులను అలరించింది. యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ దంటు కళాక్షేత్రంలో దంటు సూర్యారావు 75వ జయంతి సందర్భంగా, గాన గంధర్వుడు, పద్మభూషణ్ డాక్టర్ ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం సంస్మర ణార్థం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం, దంటు సూర్యారావు చిత్రపటాలకు పూలమాలలు వేసిన నివాళులర్పించారు. అనంతరం ముఖ్యఅతిథిగా కీర్తన మ్యూజిక్ అకాడమీ తరపున ప్రముఖ గాయని ఎస్‌పి. శైలజ, నేమాని పార్థసారథి జ్యోతి ప్రజ్వలన చేసి సంగీత కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వర నిరాజనంలో మనోహర గానాలు ఆలపించి ప్రేక్షకుల్ని అలరింపజేశారు. అనంతరం ఆలాపన గ్రూపు ఆస్ట్రేలియా వారు తయారు చేసిన డిజిటల్ ఫ్లేలెట్ సుధామ స్క్రీన్‌పై ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ శైలజను, పార్థసారథిని యంగ్ మెన్స్ హ్యాపీక్లబ్ తరపున ఘనంగా సత్కరించారు. కార్యక్ర మానికి ఎపెక్స్ ఫౌండేషన్ చైర్మన్ కేసవరావు, డాక్టర్ సతీష్ కుమార్ కాకినాడ సి పోర్ట్ లిమిటెడ్ సీఈవో ఎం.మురళీధర్, రైస్ ఎక్స్పోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బివి కష్ణారావు దంటు కళాక్షేత్రం హ్యాపీ క్లబ్ అధ్యక్షులు దంటు భాస్కరరావు, ఉపాధ్యక్షులు కెవిఎస్ సీతారాం సం యుక్త కార్యదర్శి పివి రావు, మార్ని జానకిరామ్‌చౌదరి పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న కృతికా శుక్లా

బాక్సింగ్ విజేతలకు కలెక్టర్ ప్రశంసలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 18, 19, తేదీల్లో జరిగిన జాతీయ స్థాయి సంస్పాట్ స్వైప్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి కాకినాడ సంస్పాట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నుంచి జాతీయ కమిటీ సభ్యుడు, ప్రధాన కార్యదర్శి సంగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ పోటీల్లో క్రీడాకారులు పలు పతకాలు సాధించారు. ఎపి నుంచి సుమారు 29 మంది క్రీడాకారులు పోటీలో పాల్గొని, సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరీల్లో 11 గోల్డ్, తొమ్మిది సిల్వర్, ఏడు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. స్వైప్ బాక్సింగ్‌లో ప్రొఫెషనల్ చాంపియన్లుగా ఏపీ నుంచి ఎం.బాబి(గోల్డ్), పి.సువర్ణ రాజు(సిల్వర్), పి.సత్యం(బ్రాంజ్) మెడల్స్ సాధించారు. వీరందరికీ సంస్పాట్ అసోసియేషన్ సంగాని బంగార్రాజు అభినందనలు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన సంస్పాట్ క్రీడాకారులు

జాతీయ స్థాయి సంస్పాట్ స్వైప్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని సత్తా చాటిన కాకినాడ క్రీడాకారులు గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కతికాశుక్లాను కలిసి తాము సాధించిన మెడల్స్‌ను కలెక్టర్‌కు చూపించారు. కలెక్టర్ క్రీడాకారులను, సంగాని శ్రీని వాస్‌ను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న కృతికా శుక్లా

పౌర సేవలపై అభిప్రాయాలు చెప్పండి


ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రభుత్వ, నగరపాలక సంస్థాపరంగా అందిస్తున్న పౌర సేవలపై ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని కార్పొరేషన్ కమిషనర్ కె.రమేష్ కోరారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, స్మార్ట్ సిటీ మిషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈ అంశంపై సర్వే జరుగుతోందన్నారు. సర్వేకు సంబంధించి కార్పొరేషన్,స్మార్ట్ సిటీ అధికారులతో ఈ అంశంపై గురువారం తన ఛాంబర్లో చర్చించారు. నగరంలో విద్యుత్, మంచినీటి నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, విద్యా, వసతులు, ప్రజా రవాణా, ఆరోగ్య సేవలు,కాలుష్యం, ఆహ్లాదకర వాతా వరణం, వంటి 17 అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను తెలియ జేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం EOL2022. Org వెబ్ సైట్ ద్వారా కాకినాడ ULB కోడ్ 802599 వినియోగించి తమ అభిప్రాయాలను తెలియ జేయవచ్చునన్నారు. ఈజ్ ఆఫ్ లివింగ్ (అత్యంత నివాసయోగ్య నగరం)లో కాకినాడ నగరం గతంలో దేశవ్యాప్తంగా నాలుగో స్థానంలో నిలిచిందని, ఈ సారి కూడా ఉన్నత స్థానంలో నిలిచేలా ప్రజలంతా తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. అన్ని వర్గాలకు చెందిన పౌరులు, విద్యార్థులు పౌరసేవలపై నిర్ణయాన్ని తెలియజేయాలని సూచించారు.

రూ.50 లక్షల యూజర్ ఛార్జీల వసూలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నగరపాలక సంస్థ, సచివాలయ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు, వాలంటీర్ల సమిష్టి కృషి వల్ల యూజర్ చార్జీల వసూళ్లలో కాకినాడ రాష్ట్రంలోనే ఉత్తమ స్థానంలో నిలిచిందని కార్పొరేషన్ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు చెప్పారు. వారానికి ఒక్కరోజు స్పెషల్ డ్రైవ్ చేపట్టి గడచిన నాలుగు వారాల్లో రూ 50 లక్షలు వసూలు చేయగలిగామన్నారు. ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలందించే క్రమంలో క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా 107 హూపర్ టిప్పర్ వాహనాలను సమ కూర్చి, ఇంటింటికి మూడు రకాల డస్ట్ బిన్ లను కూడా అందించామన్నారు. కమిషనర్ రమేష్ సూచన మేరకు ప్రతి బుధవారం యూజర్ చార్జీలను వసూలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు. బుధవారం చేసిన స్పెషల్ డ్రైవ్ వల్ల ఒక్కరోజులో రూ.16 లక్షల వసూలు చేయగలిగామన్నారు. రాష్ట్రంలోని మరే ఇతర నగరపాలక సంస్థల్లో లేని విధంగా చేపడుతున్న ఈ స్పెషల్ డ్రైవ్ వల్ల ఇక్కడి వాహనాల నిర్వహణకు అవసరమయ్యే సొమ్ము నాలుగు రోజుల్లో వసూలు చేయగలుగు తున్నామన్నారు. . వసూళ్లలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్తెప్ప నాయుడు ఒక్కరోజులో అత్యధికంగా రూ రెండు లక్షలు వసూలు చేశారన్నారు. యూజర్ చార్జీ వసూలు పర్యవేక్షిస్తున్న ఎంహెచ్ఓ డాక్టర్ పద్వీచరణ్, విభాగాల అధికారులు, సిబ్బందిని ఏడిసి అభినందించారు.



బహుమతి చెక్కు అందజేస్తున్న నిర్వాహకులు

జిఆర్‌టి గ్రాండ్ వంటల పోటీలు

- విజేతకు రూ.50 వేలు బహుమతి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రముఖ హెూటల్స్, రెస్టారెంట్స్ జీఆర్టీ గ్రాండ్ గ్రూపు ఆధ్వర్యంలో వంటల పోటీలు గురువారం నిర్వహించారు. మహిళలలో వంటల నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ పోటీలు దోహదపడతాయని న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన సౌతిండియన్ చెఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు చెఫ్ దామోదరన్, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్ చెఫ్ జీఆర్టీ హెూటల్స్ చెఫ్ సీతారామ్ ప్రసాద్ అన్నారు. ఈ పోటీలలో వివిధ జిల్లాల నుండి సుమారు 78మంది మహిళలు వివిధ రకాల వంటకాలు తయారు చేసి ఆహూతులను అలరిం చారు. ఉత్తమ వంటకాలలో 13మందిని ఎంపిక చేసి వారిలో ముగ్గురిని ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులకు ఎంపిక చేశారు. అనంతరం మొదటి బహుమతి సాధించిన ఉమాదేవి రూ.50 వేలు, రెండవ బహుమతి నివేదితకు రూ.30 వేలు, మూడవ విజేతకు రాణి, సుభద్రలకు రూ.20 వేలు బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో జిఆర్‌టి జీఎం మునిదీప్ జాన్, చెఫ్ కుమార్, ట్రైనీ మేనేజర్ రాజేష్, హెూటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్లకు సన్మానం

ప్రజాశక్తి - కోటనందూరు

తుని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో తుని మార్కెట్ యార్డ్ చైర్మన్ మాకినీడు బాబు, వైస్ చైర్మన్ వెలగా వెంకటకృష్ణాజీని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కుసిమంచి సుబ్బ రాయులు ఘనంగా సన్మానించారు. గురువారం తునిలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బరాయలు మాట్లాడుతూ ఛాంబర్ అభివృద్ధికి ప్రభుత్వపరంగా సహకారాన్ని అందించాలని కోరారు. అనంతరం వెంకటకృష్ణాజి మాట్లాడుతూ ఛాంబర్ సేవలకు మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో ప్రభుత్వం సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో కుసుమంచి సత్యనారాయణ, తుని జడ్‌పిటిసి సభ్యులు పోతల రమణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

28న చేనేత కార్మికులకు కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మెయిన్ రోడ్‌లోని కాటన్ అండ్ సిల్క్ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న స్థానిక నాగమ్మపేటలోని శ్రీ ముప్పన సోమ రాజు–వీర్రాజు కల్యాణమండపంలో చేనేత కార్మికులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చేనేత సొసైటీ చైర్మన్ ముప్పన వీర్రాజు గురువారం తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఏలూరు ఆశ్రమ ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారన్నారు.కళ్లజోళు అవసరమైన వారికి మాజీ మున్సిపల్ చైర్మన్ ముప్పన రామారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ముప్పన వీర్రాజు కళ్ళజోళ్లు పంపిణీ చేస్తారన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలం కట్టమూరు జడ్‌పి ఉన్నత పాఠశాలలో గురువారం మండల పరిధిలో 8వ తరగతి చదువుతున్న 180 మంది విద్యార్థులకు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో ఎంఇఒ సిహెచ్ వివి సత్యనారాయణ, హెచ్‌ఎం సత్యవాణి, మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్‌లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, జడ్పిటిసి గవరసాన సూరిబాబు,ఎంపీపీ పెంకే సత్యవతి, వైస్ ఎంపీపీ మిరియాల రాజా, సర్పంచ్ దిమ్మల పుష్ప రత్నం, దవులూరి సుబ్బారావు, కనకాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, సర్పంచులు, ఎంపీ టీసీలు, ప్రజా ప్రతినిధులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **జగ్గంపేట** అంబేద్కర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థినులకు బైజ్యూస్ కంటెంట్ ట్యాబ్‌లను ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు అందజేశారు. అనంతరం విద్యార్థులకు . వైయస్ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ చేప మందు స్వయంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపిలు అత్తులూరి నాగబాబు, తోట రవి, చల్లగాళ్ల దొర బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, ఉపసర్పంచ్ బండారు రాజా జగ్గంపేట ఎంపిపి ఆకుల శ్రీధర్ చెరుకూరి జయరాజ్, గ్రామ సర్పంచ్‌లు వైసీపీ నాయకులు నాలుగు మండలాల విద్యాశాఖా అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేస్తున్న దొరబాబు

వైసిపి బలోపేతానికి కృషి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతానికి, ముఖ్యంగా టీడీపీ, జనసేన వంటి పార్టీలను సమర్థ వంతంగా ఎదుర్కొనే క్రమంలో సోషల్ మీడియాను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటా మని కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి చెప్పారు. స్థానిక డి కన్వెన్షన్‌లో వైసిపి విస్తత స్థాయి సమావేశం మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఎంఎల్ఎ ద్వారంపూడి మాట్లాడుతూ మరో ఏడాది తరువాత జరిగే ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేసే దిశగా ఇకపై ప్రతీ నెలా పార్టీ సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతీ వాలంటీర్‌ల పరిధిలో కన్వీనర్లు, గృహసారథులను కూడా నియమించనున్నట్టు చెప్పారు. ఈ బాధ్యతను మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్‌కు అప్పగిస్తున్నట్టు చెప్పారు. ఆమెను కాకినాడ పార్టీ నగరాధ్యక్షురాలిగా ప్రతిపాదించామని, త్వరలోనే ముఖ్యమంత్రి నుంచి ఉత్తర్వులు రానున్నాయన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను వేగంగా పరిష్కరించేందుకు వీలుగా ప్రత్యేక కమిటీలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మాజీ మేయర్ సుంకర శివప్రసన్న మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో సీఎంగా వైఎస్ జగన్, ఎంఎల్ఎగా ద్వారంపూడి విజయమే లక్ష్యంగా తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. సమావేశంలో పార్టీ కాకినాడ సిటీ పరిశీలకులు పీకేరావు, కొడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ డిప్యూటీ మేయర్లు చోడిపల్లి సత్యప్రసాద్, పసుపులేటి వెంకటలక్ష్మి, మీసాల ఉదయ్‌కుమార్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, కాకినాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.ఎస్. రాజు, హెచ్ఎంఎస్ ప్రతినిధి సత్తిబాబు, కష్ణప్రియ, రాష్ట్ర రైసుమిల్లర్ల సంఘ అధ్యక్షుడు ద్వారంపూడి వీరభద్రారెడ్డి, కాకినాడ వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ బెండా విష్ణు, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరి వెంక టేశ్వరరావు, స్మార్ట్‌సిటీ మాజీ ఛైర్మన్ అల్లి రాజబాబు, జిల్లా లారీ యజమానుల సంఘ అధ్యక్షుడు దుగ్గన బాబ్జి, మాజీ కార్పొరేటర్లు, హాజరయ్యారు.



తాళ్లరేవులో నివాళులర్పిస్తున్న నాయకులు

పివి.రావుకు పలువురి నివాళి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పి.వి. రావు వర్ధంతి సందర్భంగా తాళ్లరేవులో మండల మాల మహానాడు ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేద్కర్ భవనం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జక్కల ప్రసాద్ బాబు, వడ్డి ఏడుకొండలు, బోయిడి వేణుగోపాల్, వాకపల్లి చిరంజీవి, వెంటపల్లి చంద్రమౌళి, గంట గోపి, వస్కా రెడ్డి, మోర్త భైరవమూర్తి, ప్రజా సంఘాల మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, రేవు నాగేశ్వరరావు, మురాల రాజేష్, ఈశ్వరి బాయి పాల్గొన్నారు. **కరప** పిహెచ్ వదద అంబేద్కర్ విగ్రహానికి మాలమహానాడు జిల్లా కార్యదర్శి మాత అప్పారావు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. సవిలే రాజేష్, సాదే లోహిదాస్ పి.వి రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాదే వీర రాఘవులు, వాకాడ గ్రామ ఉపసర్పంచ్ మోకన ధనరాజ్, పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఉత్సాహంగా గణిత దినోత్సవం

- రామానుజన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

ఎపి రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవంలో గురువారం జిల్లా స్థాయి గణిత పోటీలు జిల్లా ముఖ్యకేంద్రాల్లో విద్యార్థులకు సజనాత్మక గణితం, గణిత తినుబండారాల ప్రదర్శన, గణిత రంగోలి, గణిత నమూనాలు, గణిత పేరడి పాటలు, క్విజ్, అంశాల్లో పోటీలను నిర్వహించారు. గణిత ఉపాధ్యాయులను సత్కరించి, పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

కాకినాడ ఎ.ఎస్.డి మహిళ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన గణిత కదంబంలో జిల్లాలో వివిధ మండల నుంచి 38 పాఠ శాలల నుంచి 246 మంది విద్యార్థిని, విద్యార్థులు హుషారుగా, ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమ తులు అందజేసి, గణిత ఉపాధ్యాములను సత్కరించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గణిత అవధాని తోటకూర సాయిరామ కృష్ణ గణిత అవధానం అందరినీ ఆకట్టుకుంది. కార్యమ్రంలో జిల్లా సైన్స్ అధికారి ఎమ్ శ్రీనివాస్, విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ ఎ.శ్రీరామ్మూర్తి, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.అనంతలక్ష్మి, అధ్యాపకులు కె. వెంకటేశ్వర రావు, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయ కర్త కేసరి శ్రీనివాసరావు, కౌశల్ జిల్లా కన్వీనర్ ఎస్.వెంకటేశ్వరరావు, ఎన్.వీరభద్రరావు, జి.శ్రీనివాస్, ఎంవి.ఎస్ రామకష్ణ పాల్గొన్నారు. స్థానిక శ్రీనగర్ లో అడ్వాన్స్ ఫౌండేషన్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ గణిత దినోత్సవంలో విశ్రాంత హెచ్‌ఎం మహమ్మద్ హలీంను సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బందం సిబ్బంది పాల్గొన్నారు. **పెద్దాపురం** శ్రీ ప్రకాష్ స్కూల్లో స్కూల్ డైరెక్టర్ సిహెచ్ విజయ్ ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ప్రొఫెసర్ సంతానం,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కట్టమూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులు గణిత ప్రాజెక్టుల్ని ప్రదర్శించారు. హెచ్‌ఎం సత్యవాణి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కరప** మండలం పెద్దాపురప్పాడు జడ్‌పి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఎస్ ఎస్ ఎమ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు 155 మందితో రామానుజన్ సంఖ్య 1729 ఆకతిని ప్రదర్శించారు. అనంతరం గణిత ఎగ్జిబిషన్ సాంస్కతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. **గండేపల్లి** మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఆయా కళాశాలలో ప్రిన్సి పాల్ ఎం. శ్రీనివాసరెడ్డి, ఆదిరెడ్డి రమేష్, డోలా సంజయ్ సుబ్రహ్మణ్యం, గణిత విభాగాధి పతులు, వివిధ విభాగాల డీన్‌లు రామానుజన్ చిత్ర పటానికి నివాళులర్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు ఆధ్వర్యంలో కళాశాల మేథమెటిక్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టుకి 247 మంది, వక్తత్వ పోటీకి 85 మంది విద్యార్థులు హాజరుకాగా పోటీల్లో విజేతలకు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సత్య నారాయణ బహుమతులు అందజేశారు. డైరక్టర్ మేనేజ్మెంట్ శ్రీ ఎం.వి.హరనాధ బాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్ పాల్గొన్నారు. **పెదపూడి** మండలం గొల్లల మామిడాడ జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కోరాడ శ్రీనివాస్ అధ్యక్షతన రామా నుజన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. విద్యార్థులు గణిత ప్రాజెక్టుల ప్రదర్శనను ఏర్పాటుచేశారు. విజేతలకు విద్యా కమిటీ చైర్మన్ నల్లమిల్లి సత్య నారాయణరెడ్డి, ఎంఇఒ కె.వెంక టేశ్వరరావు బహుమతులు అందజేశారు. గణిత ఉపాధ్యాయులు సత్తి సుబ్బారెడ్డి, యూ. వీరభద్ర రావు, ఎన్. సుబాకర్ రెడ్డిలను సన్మా నించారు. **సామర్లకోట** బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హై స్కూల్లో రామానుజన్ గణిత క్లబ్ కన్వీనర్ కె.అరుణ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో ప్రముఖ గణితవధాని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకష్ణ రామానుజన్ జీవిత విశేషాలు వివరించారు. తొలుత రామానుజన్ చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం విజేతలకు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో గణిత టీచర్లు కే అరుణ,డి వి ఆర్ ఎన్ వల్లి,ఏ శ్రీ వల్లి,పి నాగమణి, వ్యాయామ ఉపాధ్యాయులు నారాయణ, బాల శైలజ పాల్గొన్నారు.





కాకినాడ ఎఎస్‌డి డిగ్రీకళాశాలలో నివాళి



సామర్లకోట బచ్చు హైస్కూల్లో విద్యార్థులకు బహుమతీ ప్రదానం

కలెక్టర్‌ను కలిసిన ఎన్‌జిఒ కార్యవర్గం

ప్రజాశక్తి - కాకినాడ

నూతనంగా ఎన్నికైన ఏపిఎన్‌జిఒ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా గురువారం కలెక్టర్ కృతికా శుక్లాను కలిసి పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసు, జిల్లా అధ్యక్షులు గుద్దటి రామ మోహన్ రావు, కార్యదర్శి పేపకాయల వెంకట కృష్ణ, కోశాధికారి యండమూరి పద్మ మీనాక్షి, సహ అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు, సరెళ్ల చంద్ర రావు, కేవిఎన్ ప్రసాద్, కార్య నిర్వాహక కార్యదర్శి డి.డేవిడ్ ఏలియాజర్, కాకినాడ సిటీ అధ్యక్షులు ఎస్‌కె అజీజ్ సిటీ కార్యదర్శి ఎ.వి.శ్రీ రాజు, ఉపాధ్యక్షులు సిహెచ్.శివరామ కుమార్ పాల్గొన్నారు.


కలెక్టర్ కృతికా శుక్లాను కలిసిన నూతన కార్యవర్గం

26 నుంచి జెఎన్‌టియుకెలో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఎస్‌టి), స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (ఎస్‌ఎంఎస్), యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కాకినాడ (యుసిఇకె), యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నరసారావుపేట (యుసిఇఎన్)లలో కన్వీనర్ కోటాలో భర్తీ కాకుండా మిగిలి ఉన్న ఎంటెక్, ఎం.ఫార్మసీ, ఎంబీఏ, ఎంసిఏ సీట్లకు ఈనెల 26, 27వ తేదీలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు డైరెక్టర్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ కె.పద్మరాజు తెలిపారు. ఈ నెల 26వ తేదీన సోమవారం ఉదయం డైరెక్టర్ అడ్మిషన్స్ విభాగ ఆధ్వర్యంలో ఎంబీఏ, ఎంసిఏ కోర్సులకు కేటగిరీ వారీగా స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామని, 27వ తేదీ మంగళవారం ఉదయం ఎంటెక్, ఎం.ఫార్మసీ కోర్సులకు కేటగిరీ వారీగా స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామన్నారు. ఎంటెక్, ఎం.ఫార్మసీ కోర్సులలో చేరేందుకుగాను గేట్, ఏపి పిజిఇసెట్, జీప్యాట్‌లలో అర్హత సాధించిన వారు అర్హులని, ఎంబీఏ, ఎంసిఏ కోర్సులలో చేరేందుకు గాను ఐసెట్ అర్హత సాధించిన వారు అర్హులని తెలిపారు. స్పాట్ అడ్మిషన్స్ ద్వారా ఈ కోర్సులలో చేరగోరే విద్యార్థులు రిజిస్ట్రేషన్ జెఎన్‌టియుకె అడ్మిషన్స్ పేరున ఆన్‌లైన్ రూ.1000లు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని, కోర్సులలో చేరిన వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉండదని తెలిపారు. పూర్తి వివరాలను జెఎన్‌టియుకె వెబ్‌సైట్ www.jntuk.edu.in ద్వారా తెలుసు కోవచ్చునని పద్మరాజు తెలిపారు.

బిసి కాపుల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఈడబ్ల్యు 10 శాతం వాటాలో కాపులకు 5 శాతం విద్యా, ఉద్యోగాలలో అవకాశాలు కల్పిస్తూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చట్టం ద్వారా మాత్రమే కేంద్రం ప్రకటనతో స్పష్టం అయిందని మాజీ మేయర్, కాకినాడ జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈడబ్ల్యు 10శాతం వాటాలో 5శాతం కాపులకు చంద్రబాబు ప్రకటించడం చెల్లదని దానిని రద్దు చేస్తూ 2019 జులై లో రాష్ట్ర అసెంబ్లీ లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రకటన ఎంత బూటకమో ప్రజలు అర్థమయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో చంద్రబాబు కల్పించిన కాపు రిజర్వేషన్ వెంటనే అమలు జరపాలని సుంకర పావని డిమాండ్ చేశారు. గత మూడేళ్లుగా నష్టపోయిన కాపులకు న్యాయం చెయ్యాలని, అదేవిధంగా ప్రస్తుతం మొదలైన ఉద్యోగ నోటిఫికేషన్లలో ప్రయోజనం పొంద డానికి వీలుగా దరఖాస్తు గడువు పెంచాలని సుంకర పావని డిమాండ్ చేశారు.

లింగ వివక్షపై అవగాహన

ప్రజాశక్తి - తాళ్లరేవు

లింగ వివక్షతకు వ్యతిరేకంగా గత నెల రోజులుగా మహిళా సంఘాలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏపీఎం సన్యాసిరావు తెలిపారు. తాళ్లరేవు మండలం మహిళా సమాఖ్య కార్యాలయంలో లింగ వివక్షతపై ఎంపిపి రాయుడు సునీత అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఎంపిపి మాట్లాడుతూ ప్రస్తుతం ఆడవారిపై జరుగుతున్న హింస నిర్మూలనకు దిశ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. న్యాయవాది ఎడ్ల కుటుంబరావు మాట్లాడుతూ స్త్రీ పురుషులు ఇద్దరూ సమానులేనని వారిద్దరికి చదువులోనూ ఉద్యోగాల్లోనూ రాజకీయ, సామాజిక రంగాల్లోనూ సమానఅవకాశాలు ఉండాలన్నారు. అనంతరం ఎంపిపి రాయుడు సునీత సభ్యులందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏ.పి.ఎం. ఆర్.సన్యాసిరావు, రాయుడు గంగాధర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు దున్న సత్యవతి సభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సంపద అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

రాష్ట్రంలో మత్స్య సంపద మరింత అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని ఏలేశ్వరం చైర్పర్సన్ అలమండ సత్యవతి అన్నారు. ఏలేరు రిజర్వాయర్లో 8.01 లక్షల మేలు జాతి చేప పిల్లలను గురువారం ఆమె విడుదల చేశారు. జిల్లా మత్స్య శాఖ అధికారి లాల్ మహమ్మద్ మాట్లాడుతూ మీరు జాతికి చెందిన బొచ్చే రాగండి ఎర్రమైలా చేప పిల్లల సేకరించి వివిధ చెరువుల్లో మూడు సెంటీమీటర్లు వరకు పెంచి రిజర్వాయర్లో విడిచినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏలేరు కమిటీ చైర్పర్సన్ టీ.శైలజ పార్వతి, కమిషనర్ కె.శ్రీనివాసరావు, మత్స్య శాఖ అభివృద్ధి అధికారులు కె.శ్రీరామకృష్ణ, ఉమామహేశ్వరరావు, గోపాలకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

ఉపాధి పనుల్లో అవకతవకలు సహించం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగిన, నాణ్యత లోపించిన సహించేది లేదని డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి అన్నారు. మండలంలోని ఎర్రవరం గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో భాగంగా చేపట్టిన పంట కాలువల ఆధుని కీకరణ పనులను ఆమె గురువారం పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలకు సకాలంలో వేతనం అందేలా మస్టర్లు రూపొందించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించేందుకు చర్యలు తీసుకుంటూ మని పీడీ వెంకటలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో ఎపిఒ మధుసూదన్, అశోక్ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఈ నెల 23వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎఇ జి.ప్రసాద్ తెలిపారు. ఎన్టీఆర్ కాలనీ, నవోదయ స్కూల్, గణేష్ కాలనీ, సత్తిరెడ్డి పేట, దర్గాపేట, పాత పెద్దాపురం, పాలికాపాటి వీధి, కాకర్ల వారి వీధి, గోలీ వారి వీధి, మెయిన్ రోడ్డు, మరిడమ్మ గుడివీధి, తాడితోట, కుమ్మరివీధి, పద్మనాభకాలనీ, మిరపకాయల వీధి, భాష్యర్ కాలనీ, బంగారమ్మ గుడి వీధి, వీరయ్యమ్మపేట, నువ్వుల గుంట వీధి,పాత ఆసుపత్రి వీధి, మంగళవారపు పేట, గౌరీ కోనేరు కాలనీ, అంకయ్యపేట, సుబ్బయ్యపేట ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఎఇ ప్రసాద్ కోరారు. **సామర్లకోట** స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8.00 నుండి మధ్యాహ్నం 2.00 వరకు గోలీవారివీధి, సాంపంగి తోట నిమ్మ తోట, పల్లాందొడ్డి, మఠం సెంటర్, సత్యనారాయణ పురం, ప్రెసిడెంట్ గారి వీధి, గంటా వారివీధి తాండ్రాపాపరాయుడుబొమ్మ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నటు ఎఇ. జి.ప్రసాద్ తెలిపారు. విద్యుత్ అంతరానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

మధ్యాహ్న భోజనం వర్కర్‌కు గాయాలు

ప్రజాశక్తి-కరప

కరప మండలం ఉప్పలంకలో మధ్యాహ్నం భోజనం పథకం కార్మికురాలకు అగ్ని ప్రమాదంలో గాయాలు అయినట్లు ఎంఈఒ కేబి కష్ణవేణి తెలిపారు. గురువారం ఉప్పలంక ప్రాథమికోన్నత పాఠశాలలో ఉదయం 9:30 సమయంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు వంటలు చేసే సమయంలో గ్యాస్ స్టవ్‌పై వంటలు చేస్తుండగా మంట సరిగ్గా రాకపోవడంతో ఎండిఎం వర్కర్ చెక్క సత్యవతి గ్యాస్ సిలిండర్‌ను ప్రక్కకు వంచి వెలిగించగా వేగంగా గ్యాస్ ఒక్కసారిగా రావడంతో మంటలు రేగడంతో ఆమెకు చేతులపై స్వల్ప గాయాలయ్యాయి. ఉపాధ్యాయులు జే ఉషశ్రీ, ఎస్ శ్రీనివాస్ మంటలను ఆర్పివేశారన్నారు. ప్రమాదంలో గాయపడిన వర్కర్‌ను చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ఆమె చికిత్స పొందుతోంది. ఎంఇఒ కృష్ణవేణి ఆసుపత్రికి వెళ్లి సత్యవతి నుంచి ప్రమాద వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు సమర్పించినట్లు తెలిపారు.

వాకతిప్పలో గడప గడపకూ..

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

మండలంలోని వాకతిప్ప గ్రామ సచివాలయం పరిధిలో గురువారం ఎంఎల్ఏ పెండెం దొర బాబు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గడపగడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని అర్హత ఉండీ కూడా ఇప్పటికీ సంక్షేమ పథకాలు అందని వారి వివరాలను సేకరించి వెంటనే సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ఆయన వెంట కార్యక్రమంలో ఎంపీపీ, కారే సుధ శ్రీనివాసరావు, రావు చిన్నారావు, సర్పంచ్ పాలాని దొరబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వినియోగదారులకు అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న రైతు బజారులో వినియోగదారుల హక్కు లపై అవగాహన సదస్సు నిర్వహించారు.వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తూనికలు కొలతలు శాఖ ఇన్స్పెక్టర్ వి మోహన్ మాట్లాడుతూ రైతు బజారు బయట కూరగాయల ధరల పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. తూనికల మిషన్లు ఎప్పటికప్పుడు రెన్యువల్ చేయించుకోవాలన్నారు. కుళ్లిపోయిన కూరగాయలు రైతు బజారులో ఉండకూడదని, ఎప్పటికప్పుడు వాటిని రైతు బజార్ బయట డస్ట్ బిన్ లో వేయాలన్నారు. కార్యక్రమంలో కే సుధాకర్, ఎం భాస్కర్ రావు, టి.సూర్యనారాయణ, వి.శ్యామల, కెవివి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుకూ రసీదు ఇవ్వాలి

- కాకినాడలో పోలీస్ స్టేషన్ల

- ఆకస్మిక తనిఖీల్లో డిఐజి పాలరాజు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని, ఫిర్యాదును స్వీకరించిన తర్వాత కేసులు పరిష్కరించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పోలీసులు కేసుల దర్యాప్తులో ముందుకు సాగా లని డిఐజి జి.పాలరాజు తెలిపారు. గురువారం కాకినాడ ఎస్పి రవీంద్రనాథ్ బాబుతో కలిసి కాకినాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌తో పాటుగా పలు స్టేషన్లను సందర్శించి, రికార్డులను తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు. అనంతరం డిఐజి మాట్లాడుతూ జిల్లాలో రాత్రి సమయంలో గస్తీ పెంచి నేరాలు జరగకుండా చూడాలని, చోరీ కేసులో పోయిన సొత్తును రికవరీ చేసి బాధితు లకు అందజేయాలన్నారు. మహిళలు, బలహీన వర్గాలపై జరిగే నేరాలను పరిమితమైన సమయంలో దర్యాప్తు పూర్తిచేసి నేరస్థులను అరెస్టు చేయడంతో పాటుగా చార్జి సీటు దాఖలు చేయాలన్నారు. హత్య కేసుల కన్నా, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, పోలీసులు దీనిపై దృష్టి సారించి ప్రమాదాల నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్ యాప్ ఆకర్షణ గురై చాలామంది అమాయకుల అప్పుల్లో కురుకు పోతున్నారని, దీనిని కట్టిడి చేసేందుకు దృష్టి పెట్టాలన్నారు. సంక్రాంతికి యువత కోడిపందాలు, జూదా లకు వెళ్లకుండా సంప్రదాయమైన క్రీడల్లో పాల్గొనేలా చూడాలన్నారు కోడిపందేల నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవన్నారు. మహిళా పోలీసులు సేవలను సద్వినియోగం చేసుకోవాలని, శాంతిభద్రతలు కాపాడటంలో ముందస్తు సమాచార సేకరణలో వారి సేవలు వినియోగించు కోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పి పి.శ్రీనివాస్, కాకినాడ డి.ఎస్.పి పి.మురళీకృష్ణారెడ్డి, కాకినాడ సిఐ కే.శ్రీనివాస్, సర్పవరం ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ, కాకినాడ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ వి.కృష్ణ, ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


మహిళా పోలీసులతో మాట్లాడుతున్న డిఐజి పాలరాజు

సచివాలయాలతో సర్పంచ్ హోదా నిర్వీర్యం

ప్రజాశక్తి - కాకినాడ

సచివాలయం వ్యవస్థ ఏర్పాటుతో రాజ్యాంగం కల్పించిన గ్రామ సర్పంచ్ హెూదాను నిర్వీర్యం చేస్తున్నారని గుంటూరు జిల్లా సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు చిలకలపూడి పాపారావు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక రామరావుపేట లయన్స్ క్లబ్ భవనంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సర్పంచ్‌ల విస్తత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సర్పంచ్‌కు తెలియకుండా పంచాయతీలో కార్యకలాపాలు సాగించి సర్పంచ్ హక్కు, అధికారం లేకుండా స్థానిక స్వపరిపాలన ఉనికికి భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తున్నారని పాపారావు ఆవేదన వ్యక్తం చేశారు. కిర్లంపూడి మండలం గోనేడ గ్రామపంచాయతీ సర్పంచ్ అల్లు విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు సర్పంచులు సమస్య లను సమావేశం దష్టికి తీసుకువచ్చారు. జనవరి 5 గుంటూరు జిల్లా తాడేపల్లిలో రాష్ట్రస్థాయి సర్పంచ్‌ల సమాఖ్య సమావేశం ఏర్పాటు చేసి సర్పంచ్‌ల విధివిధానాలు హక్కులు అధికారాలు సాధన కోసం చర్చింస్తామ న్నారు. అనం తరం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కలిసి వినతిపత్రం అంద జేస్తామన్నారు. జనవరి 5న జరిగే సమావేశానికి అధిక స్థాయిలో సర్పంచులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం మండపేట రూరల్ ఏడిద గ్రామ సర్పంచ్ భూరిగ ఆశీర్వాదం, గుంటూరు జిల్లా సర్పంచ్‌ల సమాఖ్య ఉపాధ్యక్షులు అరుదల సాంబశివరావు, జాస్తీ వీరాంజనేయులు, పటాని వెంకట్రావు, బడిరెడ్డి శివ, బగ్గా శేఖరబాబు, తదితులున్నారు.


మద్దతు తెలుపుతున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచులు.

ఎంఇఎ అధ్యక్షునిగా గిడుతూరి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - సామర్లకోట

మున్సిపాలిటీలో మినీస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా గిడుతూరి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మున్సిపా లిటీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమస్యల పరిష్కారం నిమిత్తం ఎంప్లా యిస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా గిడుతూరి శ్రీనివాసరావు, ఉపా ధ్యక్షులుగా ఎస్.శేషురాజు, ఈఎస్ఎస్ సిహెచ్‌వి ప్రసాద్ రావు, కార్యదర్శిగా పి.శ్రీనివాసరావు, సహాయ కార్యద ర్శులుగా ఎం.రమాదేవి, బి అప్పారావు, సిహెచ్ నూకరాజు, కోశాధి కారిగా ఎ.దుర్గారావు, కార్యవర్గ సభ్యు లుగా డి.వెంకటలక్ష్మి, కె.వెంకటరమణ, ఎ. అపర్ణకుమారి, పి.సురేంద్ర కుమార్, కె.రాంబాబు, ఎ.శ్రీనివాస్, డిఎస్ఎన్ రాజు, జి శ్రీనివాస రావు, పి జానకి బాబు, బి వీరబాబు, ఆర్ వెంకటరమణ, కె.రామకృష్ణారావులు ఎన్నికయ్యారు. అనంతరం వారు కమిషనర్ నయీమ్ అహ్మద్‌ను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్య లపై వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.


కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న అసోసియేషన్ నాయకులు

వైసిపి పాలనలో వ్యాపారాలు మానేశారు

ప్రజాశక్తి - కాకినాడ

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్న, చితకా వ్యాపారాలు చేసుకునేవారు ప్రభుత్వ తీరుతో నష్టాలు రావడంతో వ్యాపారాలను మానేశా రని కాకినాడ మాజీ ఎంఎల్‌శ్రీ వనమాడి కొండబాబు విమర్శించారు. 'జె - టాక్స్ తో ఇదేమి ఖర్మ వ్యాపారస్తులకు' కరపత్రాన్ని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఏ వ్యాపారం చేయాలన్న ముందు జె టాక్స్ కట్టవలసిన పరిస్థితి దాపురించిం దన్నారు. దాని వల్ల వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు వ్యాపారస్తులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి బోణం సత్య నాగేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ విధానాలను కరపత్రం ద్వారా ప్రజల్లోకి తీసుకువెళతామని, ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు వ్యాపారస్తులతో కలసి పోరాడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వాణిజ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనం సత్య నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు కుక్కడపు బాలాజీ, నగర అధ్యక్షులు బచ్చు శేఖర్, ఎందన ఏసుబాబు, మల్ల గణేష్, అల్లు రాజు, షేక్ వల్లి, కుడుమిశెట్టి ప్రవీణ్, పాల్గొన్నారు.

గడ్డిమేటు దగ్ధం

ప్రజాశక్తి - కోటనందూరు

అల్లిపూడిలో పెద్ద చెరువు గట్టుపై గ్రామానికి చెందిన అంకమ్మ రెడ్డి జోగిరాజు మూడు రోజుల క్రితం ధాన్యం కుప్పనూర్చి ధాన్యాన్ని వేరు చేసి గడ్డిని మేటు వేసుకున్నారు. గురువారం ఉదయం ప్రమాదవశాత్తు గడ్డి మేటుకు నిప్పంటు కోవడంతో కాలిపోయే బూడిదయింది. ధాన్యం పక్కనే ఉన్నప్పటికీ స్థానికులు ధాన్యాన్ని కాలిపోకుండా కాపాడగలిగారు. తుని అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు.

రత్నగిరిపై 'ముక్కోటి' ఏర్పాట్లు

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానం రత్నగిరిపై వచ్చే నెల ముక్కోటి ఏకాదశి సందర్భంగా విచ్చేసే యాత్రికులు స్వామి వారిని ఉత్తర ద్వారం దర్శనం చేసుకునేందుకు ఏర్పాట్లు చేసి నట్లు దేవస్థానం ఇఒ ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వివరాలు ప్రజాశక్తి కి అందించారు. దేవస్థానం వైదిక కమిటీ సూచనలు మేరకు ఆ రోజున. వేకువ జామున ప్రధాన ఆలయంలో మూల వరులకు ప్రత్యేక పూజల అనంతరం ఉత్తర ద్వారం వద్ద సతీసమేతంగా స్వామి వారిని మధ్యాహ్నం 12 గంటల వరకు దర్శనాలు కల్పించనున్నట్లు ఇఒ తెలిపారు.

'జగనన్న ఇళ్ల స్థలాల కొనుగోళ్లలో భారీ అవినీతి'

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పేదలకు పంపిణీ చేసేందుకు కొనుగోలు చేసిన జగనన్న ఇళ్ల స్థలాల కొను గోళ్లలో భారీ అవినీతి జరిగిందని ప్రతిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వరుపుల రాజా ఆరోపించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మండలం లోని ఎర్రవరంలో జగనన్న ఇళ్ల స్థలాలను టిడిపి శ్రేణులతో కలిసి పరిశీలిం చారు. నివాసానికి అనువుగా లేని ప్రాంతాలలోనూ, ముంపు ప్రాంతాల లోనూ, ఊరికి దూరంగాను స్థలాలను సేకరించడం వలన లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. తక్కువ ధరకు స్థలాలు సేకరించి, ఎక్కువ ధరకు బిల్లులు పెట్టుకుని కోట్లాది రూపాయలు దిగమింగా రని ఆరోపించారు. జగనన్న ఇళ్ల స్థలాల సేకరణపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జ్యోతుల పెదబాబు, సూతి బూరయ్య, బసా ప్రసాద్, మైరాల కనకారావు, తోట వెంకటేశ్వరరావు, నక్క కష్ణ, ఉగ్గిరాల సతీష్ టిడిపి శ్రేణులు ఉన్నారు.

వ్యాయామంతో ఒత్తిడి దూరం

ప్రజాశక్తి-అమలాపురం

ప్రతి ఉద్యోగికి వ్యాయామం జీవితంలో ఒక భాగంగా అలవర్చుకున్నప్పుడే ఉద్యోగ విధి నిర్వహణలోని ఒత్తిడిలను అధిగమించవచ్చని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లోని రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఉద్యోగుల విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న ఒత్తిళ్లను గురించి ఆరా తీశారు. వాటిని అధిగమించేందుకు ఉద్యోగులు ప్రతి ఒక్కరు దైనందిన జీవితంలో చేపట్టా ల్సిన చిట్కాలను, వ్యాధుల రోగాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త లను వివరించి సిబ్బందికి అవగా హన పెంపొందించారు. ఉద్యోగుల మానసిక ఒత్తిళ్లను తగ్గించేందుకు కలెక్టరేట్లో పలు కార్యక్రమాల నిర్వ హణకు చర్యలు చేపడతామనారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, పరిపాలనాధికారి కాశీ విశ్వేశ్వరరావు, భూసేకరణ సెక్షన్ సూపరింటెండెంట్ పి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పశువులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -కాట్రేనికోన

మండల పరిధిలోని కాట్రేనికోన పంచాయతీ శివారు గచ్చకాయల పొరలో కాట్రేనికోన పశువైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో సంచార పశువులకు లంపిస్కిన్ వ్యాధి సోకడంతో గ్రామస్థుల సహకారంతో వాటికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. అన్ని పశువుల్ని పరీక్షించి అనారోగ్యంతో ఉన్న ఏడు పశువులకు చికిత్స అందించారు. ఉప్పలగుప్తం సహాయ సంచాలకులు డాక్టర్ బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పశువుల్ని బయటకి సంచార పశువులుగా వదిలివేయకుండా ఆరోగ్య సంరక్షణ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో చెయ్యేరు పశు వైద్యులు డాక్టర్ ఎ.రమేష్ కుమార్, పశు వైద్య సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగులో విత్తనశుద్ధి తప్పనిసరి

ప్రజాశక్తి-గోపాలపురం


సాగులో విత్తన శుద్ధిని తప్పనిసరిగా చేయాలని జిల్లా రైతు శిక్షణ కేంద్రం డిడిఎ బోసు బాబు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మేలైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమానికి జిల్లాలో వెంకటాయపాలెం గ్రామాన్ని పైలట్ గ్రామం కింద ఎంపిక చేశారన్నారు. ఈ కార్యక్రమం ఎఒ రాజారావు ఆధ్వర్యంలో జరిగింది. దీనికి సంబంధించి ఈ గ్రామంలో 250 ఎకరాలకు సంబంధించిన రైతులతో 10 క్లస్టర్లగా ఏర్పాటు చేసి ప్రతి 25 ఎకరాలకు ఒక వ్యవసాయ సహాయకుడిని ఇన్చార్జిగా నియమించి ప్రతి బుధవారం పొలంబడి కార్యక్రమాన్ని ఈ గ్రామంలో నిర్వహిస్తున్నట్లుగా డిడిఎ తెలిపారు. వ కార్యక్రమంలో ఎఒ బి.రాజారావు, మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు అలాగే ప్రకతి వ్యవసాయం సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.


బాధితులకు ఆర్థిక సాయం చేస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి- రావులపాలెం

లక్ష్మీపోలవరంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన యణమదల పల్లంశెట్టి, మోటూరి శ్రీనుల కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి గురువారం పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందచేశారు. అనంతరం వారితో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రావలసిన అన్ని రకాల సహాయాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కర్రి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న రమేష్, రాంబాబు

పలువురు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-గోకవరం

తంటికొండ గ్రామంలో జెడ్‌పిటిసి సభ్యుడు దాసరి శ్రీరంగ రమేష్‌చ, తంటికొండ దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి రాంబాబు(రెడ్డి) ఆధ్వర్యంలో సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలు పంతం సత్తిబాబు, పిల్లి త్రిమూర్తులు, కాకర యేసు, కేశం శెట్టి ఈశ్వరరావు, కవుల రాజు, దేవరశెట్టి దుర్గ, తదితరులు వైసిపిలో చేరారు, వీరికి దాసరి శ్రీరంగ రమేష్, బదిరెడ్డి రాంబాబులు వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వైసిపిలో చేరిన పలువురు మాట్లాడుతూ సిఎం జగన్ పార్టీలకు, కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు.


యర్నగూడెంలో ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వెంకట్రావు

దాతల సహకారం అభినందనీయం

ప్రజాశక్తి -దేవరపల్లి

గ్రామాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. గురువారం యర్నగూడెం గ్రామంలో రూ.9లక్షల వ్యయంతో నిర్మించిన పోతుల శ్రీకాంత్ స్మారక ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని తలారి వెంకట్రావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోసం సహకరించే దాతలు విద్యాసంస్థలు, ఆలయాల, ప్రభుత్వ కట్టడాలు వంటి వాటికి త్యాగనిరతితో భూదానాలు, విరాళాలు అందించి చిరస్మరణీయులుగా నిలుస్తారని అన్నారు. నాలుగు రోడ్ల కూడలి యర్నగూడెం సెంటర్ నిరంతరం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. గ్రామానికి చెందిన దాత మాజీ సర్పంచ్ పోతుల బాబ రావు ప్రయాణికుల విశ్రాంతి భవన నిర్మాణానికి తన కుమారుడు శ్రీకాంత్ స్మారకంగా రూ.తొమ్మిది లక్షల విరాళాన్ని సర్పంచ్ బొంత భరత్ బాబుకి అందించారు. అన్ని వసతులతో కూడిన విశ్రాంతిభవనాన్ని నిర్మించారు. కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కె. దుర్గారావు, జెడ్‌పిటిసి సభ్యురాలు స్వర్ణలత, గ్రామ సర్పంచ్ భరత్‌బాబు, నరహరిశెట్టి రాజేంద్ర బాబు, పోతుల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-కడియం

వేమగిరి పంచాయతీ పరిధిలో గల సచివాలయం-3 (జక్కంపూడి నగర్) రూ.40 లక్షలతో నిర్మించిన భవనాన్ని వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భవనాలకు స్థలాలను అందించిన దాత , గ్రామ మాజీ సర్పంచ్ వెలుగుబంటి వెంకటాచలం, చందన నాగేశ్వర్ లను స్థానికులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పలువురికి జ్ఞాపికల అందజేత

ప్రజాశక్తి-దేవరపల్లి

దేవరపల్లి బాలోత్సవ కమిటీ తరపున దేవరపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 14న నిర్వహించిన కార్యక్రమాలకు సహకరించిన ఆంధ్రు అనిల్, బృందం, పెన్మత్స సుబ్బరాజు, గన్నమని కృష్ణకు జ్ఞాపికలు నిర్వాహకులు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో బలుసు సత్యనారాయణ, మహనీయుల ఆశయాలు కమిటీ అధ్యక్షులు ఉండవల్లి కష్ణారావు, దేవరపల్లి బాలోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.